మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 28 జనవరి 2025 పేజీలు 8

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ పి.అమరేందర్‌తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ బాదావత్ సంతోష్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజలు తమ తమ దరఖాస్తులతో వివిధ శాఖల్లో పరిష్కారాన్ని కోరుతూ నేటి ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిశీలించి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగు సూచనలు ఇవ్వాలని చెప్పారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం లో సోమవారం వివిధ శాఖలకు సంబంధించి ప్రజల నుండి 65 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 న ప్రారంభించిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జారీపథకాల పై మండలం ల వారీగా మండల ప్రత్యేక అధికారులు,ఎం.పి.డి. ఓ.లు,తహశీల్దార్ లతో వెబెక్స్ ద్వారా సమీక్షించారు. జనవరి 26న నాలుగు పథకాలు మండలంలోని ఎంపిక చేసిన గ్రామం లో లాంఛనంగా ప్రారంభించారు.నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు మంజూరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎంపిక చేసిన గ్రామం లో మంజూరు పత్రాలు అంద చేసిన లబ్ధిదారుల వివరాలు సమగ్ర నివేదిక సంబంధిత అధికారులకు అంద చేయాలని కలెక్టర్ ఆదేశించారు .ప్రజావాణి కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 3 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రాక్టికల్

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - అదనపు కలెక్టర్ సంక్షిత్ గంగవరం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి, 3 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఇంటర్మీడియట్ ప్రాక్టిల్ పరీక్షలు, పర్యావరణ విద్య, నైతిక మానవ విలువల పరీక్షల నిర్వహణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జనరల్, ఒకేషనల్ కలిపి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 3404 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 3187 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుండి 22వ తేది వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు , మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. జనవరి 29వ తేదీన నైతిక విలువలు, మానవ విలువలు బ్యాక్‌లాగ్ విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, జనవరి 30వ తేదీన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పర్యావరణ విద్య పై పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయానికి నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సాంకేతికతను జోడిస్తూ విద్యార్థులకు బోధించాలి

## - పాఠశాలలకు సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు - డీఈవో రమేష్ కుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా తరగతిగదుల్లో ఉపాధ్యాయుల విద్యా బోధన కొనసాగించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ, రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కల్వకుర్తి మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ, రమేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను దేశించి డీఈవో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలకు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా పై ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అదే తరహాలో ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి పని చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపైన ఉంటుందన్నారు. ప్రాథమిక స్థాయి నుండి అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు రాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు చతుర్విద ప్రక్రియలు వచ్చేలా చూడాలని, ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో మెళకువలు పాటించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు.విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన (అపార్ ఐడి) ఆటోమేటేడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ ఐడి ఆన్లైన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఉపాధ్యాయులను డిఈవో ఆదేశించారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం తదితర అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి విద్యార్థి సమగ్ర వివరాలను ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఇఓ హెచ్చరించారు. ప్రతి నెలలో మూడో శనివారం నిర్వహించే టీచర్స్ పేరెంట్ సమావేశాలను విధిగా నిర్వర్తించి విద్యార్థుల సామర్థ్యాలు హాజరు తదితర అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని డీఈఓ పరిశీలించారు నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను డీఈవో పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను డిఈవో ఆదేశించారు, డీఈఓ వెంట కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసన్న ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# నర్వ కేజీబీవీ పాఠశాలను అకస్మాతుగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ, అందరు విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధంచాలని అన్నారు. అనంతరం పాఠశాలలో తిరుగుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నై సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, శిరీష , స్వాతి ప్రభుత్వ అధికారులు మండల ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.లి

సూర్య
www.suryaa.com
మంగళవారం
28 జనవరి 2025

## ప్రవీణ్‌ను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండలం వస్పుల గ్రామానికి చెందిన సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ మాదిగను జడ్చర్లకు చెందిన సీనియర్ ఎంఆర్పీఎస్ నాయకులు సోమవారం పరామర్శించారు. ప్రవీణ్ కుమార్ తండ్రి జంగయ్య అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జడ్చర్ల సీనియర్ నాయకులు కొంగలి నాగరాజు, డి. కృష్ణయ్య, దగ్గుల బాలరాజు, దానం బాలరాజు, వినోద్ కుమార్, జంగయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## తాహాశీల్దార్ రాజ గణేష్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** జనవరి 26న కలెక్టర్ విజయేంద్ర బోయిని చేతుల మీదగా అవార్డు అందుకున్న కోయిలకొండ తాహాశీల్దార్ రాజ గణేష్ ను కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్ మాట్లాడుతూ, తాహాశీల్దార్ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి రైతులభూ సమస్యలను పరిష్కరించడం జరిగింది అని తెలియజేశారు. మండల తాసిల్దార్ అవార్డు తీసుకున్నందుకు మండలంలో ఉన్న అంకిల్ల కాంగ్రెస్ నాయకులు అభినందించారు. కాంగ్రెస్ నాయకులు కతల్‌హుస్సేన్, సాయిభన్న గౌడ్, మల్లికార్జున్ గౌడ్,దస్తగిరి పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌కు పిఆర్టియుటిఎస్ డైరీ అందజేత



**కృష్ణ మేజర్‌న్యూస్:** పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షులు ఢి.శేఖర్ అధ్వర్యంలో సంఘం సభ్యులు సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో తహాశీల్దార్ బి.వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పిఆర్టియుటిఎస్ 2025 సంవత్సరం డైరీను అందజేశారు ఆనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ మండల గౌరవ అధ్యక్షులు నల్లే శివరాజ్, మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యంఆర్. అజయ్, కార్యదర్శి వి.రామకృష్ణ, సభ్యులు అఖిల్, ఎస్ .తాయప్ప , మోహన్ పాల్గొన్నారు.

## తెలంగాణ హాకీ జట్టు కోచ్ గా మన్యం యాదవ్



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** జనవరి 29 నుండి ఫిబ్రవరి రెండు వరకు జార?ండ్ రాష్ట్రం రాంచీలో జరిగే జాతీయస్థాయి %ూ+ఖీ% అండర్ 19 హాకీ టోర్నమెంట్లో పాల్గొనే తెలంగాణ హాకీ జట్టుకు కోచ్ గా పెద్దమందడి ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న మన్యం యాదవ్ ఎంపికయ్యారని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలియజేయడం జరిగింది. తెలంగాణ హాకీ జట్టుకు కోచ్ గా ఎంపికయిన మన్యం యాదవ్ ను వనపర్తి జిల్లా %ూ+ఖీ% కార్యదర్శి సురేందర్ రెడ్డి ,వనపర్తి జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొలమోని కుమార్ , వనపర్తి జిల్లా పార్టీ అసోసియేషన్ కోశాధికారి నిరంజన్ గౌడ్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న పాఠశాల ఉపాధ్యాయ బృందం. అభినందించారు.. ఈరోజు తెలంగాణ హాకీ బాల బాలికల జట్లు సికింద్రాబాద్ నుండి బయలుదేరి వెళ్లాయి.

## సాటి మహిళకు మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్

### - వనపర్తి టౌన్ ఎస్ఐ హరిప్రసాద్ సమాచారం మేరకు స్పందించిన యువశక్తి ఫౌండేషన్
### - యువశక్తి ఫౌండేషన్ సేవలను అభినందించిన టౌన్ ఎస్సై హరిప్రసాద్





**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మన్నెమ్మ అనే మహిళ అనారోగ్యంతోవెంకట సాయి హాస్పిటల్ అడ్మిట్ ఇవ్వడం జరిగింది. రక్తహీనత కారణంగా ఆమెకు వెంటనే బ్లడ్ ఎక్కించాలని డాక్టర్స్ తెలపడంతో కుటుంబ సభ్యులు ఆందోళన పడడంతో టౌన్ ఎస్ఐ హరిప్రసాద్ గారి సమాచారం ఇవ్వడంతో సంబంధిత కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ఆశ్రయించడంతో స్పందించిన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుబ్బూర్ నవీన్ స్వచ్ఛందంగా రక్తదానం చేసిన కళ్యాణి బ్లడ్ డోనర్ కార్డు తో వెంటనే బ్లడ్ ఇపించడం జరిగింది. ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ యువశక్తి ఫౌండేషన్ సేవలు అద్భుతం అని, యువశక్తి ఫౌండేషన్ సేవల్ని స్ఫూర్తిని తీసుకుని యువత ముందలికి వచ్చి బ్లడ్ డొనేషన్ పైన ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా సాటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు రక్తదానం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుబ్బూరు నవీన్,రాజేష్,మల్లయ్య, రమేష్ పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

### - జిల్లా రావుల గిరిధర్ వనపర్తి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని పిలుపు



**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాలను నివారించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "జె.ఎస్.రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చన్నారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ గారు అన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులు మరియు జాతీయ రహదారి నందు గల హెూటల్లు, వివిధ దుకాణ సముదాయాల యందు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నందు ఈ పోస్టర్ల ద్వారా విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి ట్రాఫిక్ ఎస్సై.సురేందర్, నిర్వాహకులు జె.సతీష్ రాజు, మహిమరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయుత



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కౌకుట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు చెందిన1994-95 ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తము చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయుల కోరిక మేరకు రేకుల షెడ్యూల్ ఏర్పాటు చేశారు. ఒక లక్ష రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్‌ను గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త అరవింద్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ పేరూరు జడ్.పి.హెచ్.స్ పాఠశాలకు చాలా ప్రాముఖ్యత ఉందని, 1950లో ప్రారంభమైన ఈ పాఠశాలలో ఎంతో మంది పూర్వ విద్యార్థులు తమ ప్రస్థానాన్ని ప్రారంభించి ప్రస్తుతం ఎన్నో ఉన్నత శిఖరాలు అవరోధిస్తున్నారని,ఇలాంటి పాఠశాలలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థులు చేయి చేయి కలిపి సహాయాన్ని అందించడానికి ముందుకు రావాలని అప్పుడే ఈ పోటీ ప్రపంచంలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అశోక్ కుమార్,పూర్వ విద్యార్థులు ఆర్ బి రాజు, సుదర్శన్, యాదవ సాగర్, మన్నెంకొండ, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## ఎంపీడీఓకు ఘనంగా సన్మానం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** నవాబుపేట్ ఎంపీడీవో జయరాం నాయక్ కు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోనే ఉత్తమ ఎంపీడీవో వార్డు వచ్చిన సందర్భంగా,శుభాకాంక్షలు తెలుపుతూ నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య,చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్‌కుమార్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం లో ఘనంగా సన్మానించారు, ఎంపీఓ భద్రూ,నాయక్ చాకలిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్,రాజేందర్ రెడ్డి,తెలంగాణ మత్స్యశాఖ సెక్రెటరీ కోట్ల రాజేష్,నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి,చౌడపూర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సలీం,కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజహార్‌అలీ, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజన్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్, నరేష్, నరసింహులు, చౌడపూర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాము,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలం కొన్నూరు గ్రామం చెందిన ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యుడు వడ్డె శ్రీను తల్లి వడ్డె వెంకటమ్మ ఆరోగ్య కారణంగా ఆదివారం నాడు మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు రవీందర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ అశోక్, సీనియర్ సభ్యులు, మహేష్, మొగిలన్న, వై రాజు, నాయిని రాములు, వడ్డే కృష్ణ, మలక్ నరేష్, గుడిబండ్ల మహేష్, మొగిలి, రాములు, యాదగిరి, వడ్డె ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌ను సన్మానించిన బీజేపీ మండల నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** దామరగిద్ద మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ ను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు యు సంజీవ్ గౌడ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి దామరగిద్ద మండల అధ్యక్షులు %ఖ% సంజీవ్ గౌడ్, సీనియర్ నాయకులు గోపాలరావు, బిజెపి మండల దళిత మోర్చ అధ్యక్షులు సాయిలు, మైనార్టీ మోర్చ అధ్యక్షులు అబ్దుల్ నబీ, బీజేవైయం మండల అధ్యక్షులు నారాయణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు వీరప్ప మరియు వెంకట్రములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తున్న ఉద్యోగులు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** దామరగిద్ద మండల కేంద్రము లో సోమవారము కేంద్ర ప్రభుత్వము ఉద్యోగుల పట్ల తీసుకొని వస్తున్నా యుపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఓపిఎస్ ను పునరుద్దింప చేయాలని కోరుతూ ఎమ్మార్వో కి ఉద్యోగులు వినతి పత్రాన్ని సమర్పించారు. సిపిఎస్ ను రద్దుచేసి, ఓ పి ఎస్ ను అమలు పరచాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టి యు నారాయణపేట జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఏ శంభు లింగం మరియు మండల ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్,శశిధర్ హుస్సేనప్ప, రమేష్ వెంకటప్ప, కనకప్ప పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన ఏఎంసి మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని కోస్గి మండలం ఆదివారం రోజు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటూ ప్రజా పాలనలో మరో ముందడుగు వేస్తూ పథకాలకు చంద్రవంచ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు లాంచనంగా ప్రారంభించు కార్యక్రమానికి విచ్చేసిన సిఎం రేవంత్ రెడ్డి ని నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బండి వేణుగోపాల్ మాట్లాడుతు గత పరిచయాలు గుర్తు చేసుకొని సిఎం ఆప్యాయంగా పలకరించారని వారిని కలుసుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్‌ను అందజేసిన ఏ యంసి డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని పారేవుల గ్రామ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయుల, విద్యార్థుల కోరిక మేరకు మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏ యం సి డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, మైక్ సెట్‌ను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విష్ణువర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మనివర్ధన్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు, ఉపాధ్యాయ బృందం తిమ్మప్ప, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సి ఐ, ఎస్సై లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించు కోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు, చట్టాన్ని ఉల్లంఘించరాదని, అలాగే పోలీస్ స్టేషన్లకు, ప్రధాన కార్యాలయాలకు వెళ్లేవారు మధ్యవర్తులను తీసుకు వెళ్లరాదని, బాధితులు మాత్రమే ధైర్యంగా వెళ్లి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ గారు తెలిపారు. పోలీసులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని ఒకవేళ పెండింగ్ ఉంటే అందుకు సంబంధించి సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తెలియ జేయాలని వీలైనంతవరకు ఫిర్యాదులను వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగు తున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## యూనివర్శిటీ ఒప్పంద ధ్యాపకులను క్రమబద్ధీకరించిన తర్వాతే నోటిఫికేషన్‌కి వెళ్ళాలి

**- పీయూ అధ్యాపకులు**



**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్ :** సోమవారం పాలమూరు యూనివర్సిటీలో యూనివర్సిటీ పీజీ కాలేజీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించిన తర్వాతే నోటిఫికేషన్ కి వెళ్లాలని ఒప్పంద అధ్యాపక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగుల రిటర్మెంట్ వయస్సు 65 కి పెంచుతామని, త్వరలో నోటిఫికేషన్ వెళ్తామని అన్నారని అన్నారు.ఆ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని, ఏళ్లుగా యూనివర్సిటీ ని నమ్ముకొని తెలంగాణ రాష్ట్రంలో అన్ని యూనివర్సిటిల లో కలిపి 1445 ఒప్పంద అధ్యాపకులపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమని అన్నారు. క్రమబద్ధీకరణ ఆలస్యం అయినచో బేసిక్,డి ఎ ,హెచ్ ఆర్ ఏ 3% ఇంక్రిమెంట్ తో ఉద్యోగ భద్రత కల్పిస్తే కేంద్ర ప్రభుత్వ పరిశోధన ప్రాజెక్టులు పొంది యూనివర్సిటీ పరిశోదన రంగం లో అభివృద్ధి చెందుతుందని , కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అందర్నీ క్రమబద్ధీకరించాలని, దాదాపు ఇరవై ఏళ్ల క్రితం ప్రారంభించిన సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్స్ లు గా మార్చి పోస్టు మంజూరు చేయాలని, ఆ కోర్సు ల లో పనిచేసే ఒప్పంద అధ్యాపకులకు యూనివర్సిటీ అంతర్గత నిధుల నుంచి కాకుండా ప్రభుత్వమే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉన్నత అర్హతలు సెట్ నెట్, పీహెచ్డీ పోస్టుడాక్ ఉన్నాయని, పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధ పత్రాలు ప్రచురితమయ్యాయని, పలు జర్నల్స్‌కు ఎడిటోరియల్ బోర్డ్ మెంబర్‌గా కూడా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, డాక్టర్ విజయ భాస్కర్, డా ఈశ్వర్ కుమార్ అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సురేష్, డా రాంమోహన్ డాక్టర్ జ్ఞానేశ్వర్ డాక్టర్ జిమ్మి కార్టన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ప్రమాదాలను నివారించండి

**- ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకోని అధికారులు - బాల్ రాజ్ యాదవ్, ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం సింగారం గేట్ నుంచి యాద్గీర్ రోడ్డు అయ్యప్ప స్వామి టేంపుల్ వరకు అలాగే సత్యనారాయణ చౌరస్త నుంచి కొండ రెడ్డి పల్లి చెరువు రోడ్డు వరకు అవసరం ఉన్న ప్రతి చోటా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా కేంద్రంలో నిత్యం ఏదో ఒక చోట యాక్సిడెంట్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు జిల్లా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ఓబీసీ మోర్చ నారాయణ పేట జిల్లా నాయకులు బాల్ రాజ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో సత్య నారాయణ చౌరస్తా,సమిక్రుత మార్కేట్ దగ్గర అలాగే కిడ్స్ హస్పటల్, అంబేద్కర్ చౌరస్తా, పోలీస్ స్టేషన్, అశోక్ నగర్ టర్నింగ్, కొత్త గంజీ దగ్గర, అలాగే జాండ్రీ ట్రాక్టర్ షోరూం, బీమండీ కాలనీ, సింగారం చౌరస్తా, యాద్గీర్ రోడ్డు మురుగు కాల్వ దగ్గర, ఎస్సీ కాలనీ మూల మలుపు,ఎర్రగుడ్డ చౌరస్తా, అలాగే అయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని బాల్ రాజ్ యాదవ్ కోరారు. ఇలా స్పీడ్ బ్రేకర్లు వేయ్యడం వల్ల నారాయణ పేట జిల్లా కేంద్రంలో 90 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నారాయణ పేట జిల్లా కేంద్రంలో స్పీడ్ బ్రేకర్లు చేయాలని ఆయన సూచించారు

# ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానం

**- పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షులు డీ. శేఖర్,గౌరవ అధ్యక్షులు ఎన్.శివరాజ్**




**కృష్ణ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షులు డీ.శేఖర్ డిమాండ్ చేశారు. పిఆర్టియుటిఎస్ రాష్ట్ర, జిల్లా ఆదేశాల మేరకు మండల అధ్యక్షుల అధ్వర్యంలో ఏకీకృత పెన్షన్ స్కీమ్ ను ఉద్యోగులు వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ అమలుకై సోమవారం భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతూ మండల కేంద్రంలోని తహశీల్దార్ బి.వెంకటేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని నేషనల్ పెన్షన్ స్కీంలో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన, భద్రత లేని ఈ సిపిఎస్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన పిఎఫ్ఆర్డిఎ మరొక్కసారి ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ విధానంపై ఎంపిక ఇచ్చినప్పటికీ నాటి ప్రభుత్వం 28 జీవో ద్వారా సిపిఎస్ విధానాన్ని కొనసాగించి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీ మేరకు ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానం రద్దు చేసి, 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు పర్చి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. అంతకుముందు తహశీల్దార్ కు పిఆర్టియుటిఎస్ 2025 నూతన సంవత్సర డైరీ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ గౌరవ అధ్యక్షులు నల్లే శివరాజ్, మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యంఆర్ అజయ్, కార్యదర్శి వి. రామకృష్ణ, సభ్యులు అఖిల్, ఎస్ .తాయప్ప, మోహన్, సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
28 జనవరి 2025

## క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం - మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందని క్రీడలు క్రీడలు జీవితంలో భాగం కావాలని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన పాల్గొని తను ప్రకటించిన 11,111 రూపాయల నగదు బహుమతిని విజేతలకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శరీర దృఢత్వానికి ఉపయోగపడే ఆటలను యువకులు విద్యా ర్థులు ఉప యోగించుకో వాలని అన్నారు. అంతేకాకుండా క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు అభిస్తాయని అన్నారు. అందుకు గాను చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్కే సమాజ్ పెద్దలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) 2025 నూతన సంవత్సర వాల్ క్యాలెండర్స్, స్టిక్కర్స్ లను కార్మికులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతు తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా, ఏరియా, సి హెచ్ సి ఆసుపత్రులలో కాంట్రాక్ట్ పద్ధతుల పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు బాగీ కృష్ణయ్య యాదవ్, ఆస్పత్రి యూనియన్ బ్రాంచ్ నాయకులు కార్మికులు నరసింహ, మల్లేష్, రవి, రామకృష్ణ, తిరుమల్, అలివేల, శివలీల, సుక్కమ్మ, లక్ష్మి నరసమ్మ, యాదమ్మ, స్వాతి, భార్గవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం తగదు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ జయరాం నాయక్ అధ్యక్షతన అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శిలతో,టిఎలతో,ఎఫ్ఎలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో జరిగే అన్నీ ప్రభుత్వ కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూడాలని,ఏ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయరాదని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్రూ నాయక్,ఏపీఓ జ్యోతి,అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన కమిషనర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి, దేవ సహాయం నియమితుల య్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన చాంబర్ లో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్‌ను సన్మానించిన రెవెన్యూ ఉద్యోగులు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నిబంధనల మేరకు పనిచేస్తూ తన విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ జానకి చేతుల మీదుగా ఎ శశికిరణ్ ఉత్తమ రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్‌గా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉత్తమ ఆర్ఐగా ఎంపికై ప్రశంసా పత్రాన అందుకున్న శశికిరణ్ ను తహసిల్దార్ కె ,ఎల్లన్న, సీనియర్ అసిస్టెంట్, క్రాంతి కుమార్ గౌడ్, శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో టైపిస్టులు సంజీవ, ప్రశాంత్ గౌడ్ రాంబాబు, జూనియర్ అసిస్టెంట్లు, వనిత, నర్మద బాలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలకు క్రీడా దుస్తులు పంపిణీ





**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 26న హైదరాబాద్ అంబర్ పేట ప్లే గ్రౌండ్లో జరిగిన 8వ జూనియర్ టెన్ని కైట్ ఛాంపియన్షిప్ పోటీలలో నారాయణపేట జిల్లా బాల బాలికలు పదిమంది పాల్గొని, మంచి క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి సంధ్య బ్రిలియంట్ స్కూల్ ఎండి. ఫర్వాన్ లిటిల్ ఏంజిల్స్ గౌతమ్,ఎం జె పి నారాయణపేట జిల్లా బాయ్స్ మూడు జిల్లాలతో గెలిచి క్వార్టర్ ఫైనల్ వరకు మంచి ప్రతిభ కనబరిచినట్లు కోచ్ బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొన్న పదిమంది బాలబాలికలకు తెలంగాణ రాష్ట్ర టెన్ని కైట్ వైస్ చైర్మన్ సుశీల్ కుమార్ 10 వేల విలువచేసే ప్లేయింగ్ కిట్, షూస్ అందజేసి అభినందించారని కోచ్ బి. గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు జిల్లా బాలబాలికలను, బి.గోపాలమును అభినందించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్ .వెంకటేష్, కోశాధికారి శివుడు మెమోటోను, సర్టిఫికెట్స్ అందజేసి, శాలువాతో బి.గోపాలమును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్ గౌడ్, సురేంద్ర, సత్యనారాయణ ,ఉమేష్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రంజిస్థాయిలో ఎదగాలి: నిరంజన్ రెడ్డి






**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శనివారం పెబ్బేరు మునిసిపల్ పరిధిలోని పిజెపి క్యాంపు లో పి పి ఎల్-15 క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి కొద్దిసేపు బ్యాటింగ్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరు తనకు ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలని దీంతో వ్యక్తికి ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం క్రికెట్ కు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ ఉందని యువకులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారని తెలిపారు. యువకులు తమకు ఇష్టమైన క్రికెట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రంజీ స్థాయి లో ఎదగాలని కోరారు. గ్రామ స్థాయిలో టోర్నమెంట్ లను నిర్వహించడం ద్వారా స్థానిక క్రీడాకారుల ఆటకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల, తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని కోరారు. క్రీడాకారుల అభివృద్ధి కోసం నావంతు సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని గెలుపు కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. అలాగే మోడల్ స్కూల్ విద్యార్థులు అండర్ 15 లో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ నాయకులు సోషల్ మీడియా విభాగం నాయకులు పాల్గొన్నారు

## వెంకటస్వామి మృతదేహానికి నివాళులర్పించిన రాజేంద్రప్రసాద్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగాపూర్ మండల కేంద్రంకు చెందిన శ్రీరంగాపూర్ మండల బిజెపి మాజీ అధ్యక్షుడు గొడుగు వెంకటస్వామి నిన్న రాత్రి గుండెపోటుతో స్వర్గస్తులయ్యారు. మరణ విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ యాదవ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పార్టీ వేరైనా ఎక్కడ కలిసినా మనస్ఫూర్తిగా అన్నా అని పలకరించే వారు అని ఈ పొద్దు తను మన మధ్యలో లేడు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని భావోద్వేగానికి గురయ్యారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వ తరఫున అండగా ఉంటామని మండల కాంగ్రెస్ నాయకులు ద్వారా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. రాములు యాదవ్,టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు,కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి ,ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి,ఉపాధ్యక్షులు విష్ణు ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, మండల రైతు కమిటీ అధ్యక్షుడు పి.రాముడు, టౌన్ ఉపాధ్యక్షులు రామరాజు,ఎస్సీ సెల్ శీను, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి,మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, మాజీ సర్పంచ్ కురుమయ్య,మాజీ ఉపసర్పంచ్ మహేష్ గౌడ్,బహుజన రమేష్,మాజీ వార్డ్ మెంబర్ ఆంజనేయులు,బి కృష్ణ,హాఫజ్,లక్ష్మీనారాయణమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్



**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ డిమాండ్ చేశారు. సోమవారం షాషాబ్ గుట్ట లో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీ.బాల్ కిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6' గ్యారంటీలు అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, పెన్షన్స్ పంపిణీ పథకాలను అర్హులైన నిరుపేదలకు ఇచ్చేలా చూడాలన్నారు. లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని, గ్రామసభలలో లబ్ధిదారుల జాబితాను ప్రవేశపెట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము , మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కే.పద్మావతి,మాధవి,డబుల్ బెడ్ రూమ్ ఏరియా కార్యదర్శి గౌలి ఆనంద్, టీచర్స్ కాలనీ ఏరియా కార్యదర్శి శ్రావణ్ కుమార్, మాజీ నాయకులు మహేష్ మహిళా సమాఖ్య సభ్యులు ,సత్యమ్మ, జ్యోతి, గీత, పద్మమ్మ, లక్ష్మి పాల్గొన్నారు

# నర్వ ఎంపీడీవోకు ఉత్తమ ప్రతిభా పురస్కారం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా నర్వ మండలంలో ఉత్తమ సేవలను కనబరిచి నారాయణ పేట జిల్లాలో నర్వ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచినందుకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ నర్వ మండల అభివృద్ధి అధికారి టి శ్రీనివాసులుకి ది బెస్ట్ ఎంపీడీవోగా ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నందుకు గాను ఎంపీడీవో శ్రీనివాసులుని పలువురు ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలపడం జరిగింది. మరియు నర్వ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. అలాగే నర్వ మండల ఎంపీడీవో టి శ్రీనివాసులు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కి, ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు మరియు సహకరించిన మండల ఉద్యోగులందరకి ధన్యవాదములు తెలుపడం జరిగింది.

# దివ్యాంగుల ఇండియా క్రికెట్ జట్టుకు కె.బి ప్రభాకర్ ఎంపిక



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన కేబి ప్రభాకర్ దివ్యాంగుల ఇండియా క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు ఫిబ్రవరి 14 తేదీ నుండి 18 వ తేదీ వరకు నేపాల్ లో జరిగే టి20 వన్డే మ్యాచ్ లకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు ఈ టోర్నమెంట్ కు వెళ్లడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని గ్రామ పెద్దలు నాయకులు అందరూ సహకరించి టవర్నమెంట్ కు వెళ్లే విధంగా కృషి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు

# బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన పార్టీ సిపిఐ

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర్ల చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు పి.కృష్ణాజీలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర్ల చంద్రమౌళి మండల పార్టీ అధ్యక్షులు పి.కృష్ణాజీలు అన్నారు సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో సిపిఐ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925 సంవత్సరం డిసెంబర్ 26న, పార్టీని కాన్పూర్ నగరంలో ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరంలోకి అడుగుపెట్టిన పార్టీ నిత్యం పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తుంది. వారి హక్కులను సాధించి పెట్టడంలో ముందంజలో ఉండి ఇప్పటికైనా పార్టీ పుట్టినప్పటినుంచి పేద ప్రజల పక్షాన నిలబడ్డ పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేద కూలీలకు చేతినిండా పని ఉండాలని జాతీయ ఉపాధి హామీ పథకం 100 రోజుల పని దినాన్ని కల్పించాలని కొట్లాడి సాధించింది మరియు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇచ్చిన రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయల వరకు వెంటనే చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సాయిలు, %ూ×ఖజ% సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీను, మల్లమ్మ కావలి నాగేష్, ఉషమ్మ పోచమ్మ నాగయ్య నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన పేదింటి ఆణిముత్యం : జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపిక



**నర్వ మేజర్ న్యూస్:** పేద రైతు కుటుంబానికి చెందిన నాగేంద్రమ్మ ప్రభుత్వము ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాల్లో అర్హత సాధించి హైదరాబాదు జిహెచ్ఎంసి పరిధిలోని ప్రభుత్వ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించి జాయిన్ అయ్యారు. నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని మారుమూల గ్రామమైన కాల్వల్ గ్రామానికి చెందిన బుగులు బాలమ్మ భర్త బుగులు కురుమయ్య దంపతులకు చెందిన వారి ఏకైక కుమార్తె బుగులు నాగేంద్రమ్మ, ప్రభుత్వము కొన్ని రోజుల క్రితం విడుదల చేసిన గ్రూప్ 4 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను చాటి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది. పేద రైతు కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొని కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలనే సంకల్పంతో శ్రమించి ఉద్యోగాన్ని సాధించడం జరిగింది. జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సాధించేందుకు, హైదరాబాదులో రోజువారి కూలి చేస్తూ రిక్షా తొక్కుతూ, మట్టి పని చేసి, ఎంతో కష్ట నిష్టాలు అనుభవించి నాకు మా తల్లిదండ్రులు మరియు ఎంతో తోడ్పాటు నందించి నన్ను చదివించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి ఉద్యోగాన్ని సాధించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాగేంద్రమ్మ ను వారి తల్లిదండ్రులను జగదీశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జయప్ప, దబ్బా నర్సింలు, చంద్రకాంత్ (బబ్లు), రాకేష్, గణేష్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు తోటి విద్యార్థులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్ఆర్‌పిఎస్ చిన్న ఆదిరాల గ్రామ కమిటీ ఎన్నిక



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మండల పరిధిలోని చిన్న ఆదిరాల గ్రామంలో సోమవారం ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు దగ్గుల బాలరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వినోద్ మాదిగ మాట్లాడుతూ హక్కులను సాధించుకోవడానికి ఫిబ్రవరి 07న వేల గొంతులు లక్ష డప్పుల మహా ఆయుధ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికై ఇంటికి తాళాలు వేసి డప్పులు చంకన పెట్టుకొని తరలిరావాలన్నారు. ఈనెల 29న జడ్చర్లలో జరిగే వేయి డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ కమిటీ ఎన్నిక గ్రామ అధ్యక్షులుగా దుబ్బ శ్రీకాంత్ మాదిగ, అధికార ప్రతినిధిగా బైండ్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా పోలె రాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా పవన్ కళ్యాణ్ మాదిగ, కోశాధికారిగా జంగయ్య మాదిగ, కార్యదర్శిగా చెదురుపల్లి సుధాకర్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా ప్రభాకర్ మాదిగ, కార్యవర్గసభ్యులుగా రవి మాదిగ, హరీష్ బాబు, సుధాకర్, చింటూ, మహేష్, మల్లేష్, శశిధర్, రామలింగం, నరేష్, దయాకర్, శివకుమార్ పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు డైవర్సన్ పనులను పరిశీలిస్తున్న మండల నాయకులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండల పరిధిలోని శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి మహోత్సవాల జాతర సందర్భంగా పెబ్బేరు నుండి వనపర్తి వెళ్లే రోడ్డు మార్గం మరమ్మతులు జరుగుతున్నందువలన అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు మరియు వనపర్తి వైపు వెళ్లే వాహనాలకు ఇబ్బంది కలగకుండా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ డైవర్షను పనులను భాగ్యలక్ష్మి హొటల్ పక్క సిసి రోడ్ నుండి సంత మీదుగా దారిని మళ్ళించడం జరిగింది. ఇట్టి రోడ్డు డైవర్షన్ మంగళవారం నుండి దారిని మళ్లించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల నాయకులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ ,కాంగ్రేస్ సీనియర్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ రెడ్డి ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి - పిఆర్‌టియు-టిఎస్

**మగనూర్ మేజర్ న్యూస్ :** పిఆర్‌టియు– టిఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం తేది 01. 04. 2025 నుండి యుపిఎస్ ను అమలు చేయుచున్న సందర్భంగా మనరాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని సిపిఎస్ నుండి యుపిఎస్ కి కాకుండా సిపిఎస్ నీ రద్దుచేసి నేరుగా పాప పెన్షన్ విధానంలోకి మారాలని మాగనూరు మండలంలో సోమవారం భోజన విరామ సమయంలో తాసిల్దార్‌కు సిపిఎస్ రద్దు చేసి పాప పెన్షన్ విధానాని అమలుపరచాలని, సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, చత్తిస్గడ్, జార?ండ్ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునర్ధరించారు. కావున తెలంగాణ రాష్ట్రం లో కూడా ప్రజా ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు– టిఎస్ మాగనూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బలరాం, ఈ. తిమ్మన్న గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరసింహ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు హిందూ రాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు బి సంధ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రశాంత్, మండల అసోసియేట్ అద్యక్షులు పి. శ్రీనివాసులు, సంజన, కళావతి, రమా మహేశ్వరి దేవి, రవీంద్రమ్మ, విజయలక్ష్మి, హజ్రా ఫాతిమా, అనిత ఉపాధ్యాయులు బాబు రెడ్డి, జమ్మన్న మరియు సిపిఎస్ ఉద్యోగ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ దామరగిద్ద మండల నూతన కమిటీ ఏర్పాటు

**దామర్‌గిద్ద మేజర్ న్యూస్ :** బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో దామర గిద్ధ మండల నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలమూరు జిల్లా ఉపాధ్యక్షుడు %ు% శ్రావణ్ కుమార్ వడ్ల , విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి కదుదాస్ ప్రవీణ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాంబాబు, శివకుమార్, రఘువీర్ యాదవ్, భారతీయ కిసాన్ సంగ్ జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి పాల్గొన్నారు దామరగిద్ద మండల అధ్యక్షుడిగాక్యాతన్ పల్లి మోనేష్ చారి, ఉపాధ్యక్షులుగా శ్రీను కనక్కుర్తి మరియు అఖిల్ దామరగిద్ద సతీష్ బాపన్ పల్లి గోరక్షక్ ప్రముఖగా విష్ణు నర్సాపూర్ మరియు వెంకట్ మున్ కన్ పల్లి అఖడా ప్రముఖ్ గా మహేష్ బాపన్ పల్లి సత్సంగ్ ప్రముఖ్ గా చరణ్ దామర్‌గిద్ద షోషల్ మీడియా ఇన్చార్జిగా అశోక్ కనక్కుర్తి నీ ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా నారాయణపేట నగర టీంలో మార్పులు చేర్పులు చేయడం జరిగింది నగర అధ్యక్షులుగా నీరటి వెంకటేష్ ఉపాధ్యక్షుడిగా %ఎ% ఆకాష్ ఇదివరకు గోరక్ష ఉన్న వారితో పాటు అదనంగా వీరేష్ చక్రి అదనంగా అకాడ ప్రముఖ ఏడికి నిఖిల్ సోషల్ మీడియా ఇన్చార్జిగా దొడ్డి నరేష్ కార్యవర్గ సభ్యులుగా భరత్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది

## రైతు భరోసా అమలుపై అన్నదాతల్లో పెల్లుబికిన ఆనందం

### - సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పాలాభిషేకలతో కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నదాతలు రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా పథకం అమలుపై అన్నదాతలు ఆనందోత్సవాలు జరుపుకుంటు న్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చిత్రపటాలకు అన్నదాతలు పాలాభిషేకం నిర్వహిస్తున్నారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అన్నదాతలను గుండెల్లో పెట్టి చూసుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని రైతులు పేర్కొంటున్నారు

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రాణ స్నేహితులు



**మదనపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం దంతనూరు గ్రామానికి చెందిన నాగరాజు ఇటీవలే మరణించడం జరిగింది. ప్రస్తుత సమాజంలో సొంత వాళ్లే అర్థం అర్థం చేసుకోలేని ఈ రోజుల్లో స్నేహితులు ఈ రోజు నాగరాజు కుటుంబానికి 2003-2004 పదవ తరగతి స్నేహితులు రూపాయలు31.500 ఆర్థిక సహాయం చేశారు. ప్రపంచంలో స్నేహం కంటే విలువైనది మరొకటి లేదని నిరూపించారు. నాగరాజు భార్యకు ధైర్యం చెప్పి ఏ ఆపద వచ్చినా మీకు మేము తోడున్నామని మనో ధైర్యం ఇచ్చారు. దంతనూరు గ్రామస్తులు నాగరాజు కుటుంబ సభ్యులు సహాయం చేసిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కిష్టారం మాజీ సర్పంచ్ నరసింహులు మృతి





**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సింగిదాస్ నర్సిం హులు సోమవారం మృతి చెందారు. గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయన హైద రాబాదులోని నిమ్స్‌ఆస్పత్రిలోచికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఈ మేరకు సమాచారం అందుకున్న మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నరసింహుల స్వగ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. లక్ష్మారెడ్డి వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, నాగిరెడ్డి ప్రనిల్ చందర్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం పోలికే పహాడ్ గ్రామానికి చెందిన వడ్డేమాన్ హరికృష్ణ (25) గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన హరికృష్ణ మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ సర్పంచి సత్య శీల రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయ కులు అందజేశారు. పార్టీ అధ్యక్షులు వడ్డేమాన్ వెంకటస్వామి ఉపాధ్యక్షులు రవి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్ణాకర్ ఉపాధ్యక్షులు చరణ్ నాయకులు వడ్డేమాన్ శివ బంగారయ్య చిన్నగల స్వామి తదితరులున్నారు

## ఫిట్స్ వ్యాధితో హాస్టల విద్యార్థి మృతి

### - విద్యార్థి సంఘాలు కుటుంబ సభ్యులు ఆందోళన





**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న భరత్ అనే విద్యార్థి ఫిట్స్ వ్యాధితో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని ఎదుట్ల గ్రామానికి చెందిన ఉడుముల వెంకటస్వామి అరుణమ్మ దంపతులకు చెందిన ఉడుముల భరత్ అనే విద్యార్థి మండల కేంద్రంలోని ఎస్సి హాస్టల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు అయితే సోమవారం ఉదయం రోజు మాదిరిగా కాలకృత్యాలు ముగించుకొని స్టడీ అవర్లో కూర్చొని చదువుతుండగా అకస్మాత్తుగాఫిట్స్ రావడంతో తోటి విద్యార్థులు గమనించి అతనికి చేతిలో తాళం చేతులు పెట్టి ప్రయత్నించి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ఆ బాలుని 108 లో నర్సింగపల్లి దగ్గర ఉన్న చిన్నపిల్లల ఆసుపత్రికి తరలించగా భరత్ అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు దీంతో సంఘటన స్థలానికి బిఆర్ఎస్‌వి వనపర్తి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ వచ్చారు వెంటనే కుటుంబ సభ్యుల తో కలిసి డిగ్రీ కళాశాల ముందు రోడ్డుపై ధర్నా నిర్వహించారు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని విద్యార్థి మృతికి కారణమైన నిర్లక్ష్యం వార్డెన్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు అధికారులు వచ్చి ధర్నాను నిలుపుదల చేశారు

## కోర్టు లిఫ్ట్‌లో ఇరుకున్న వారిని రక్షించిన ఫైర్ పోలీసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు లో సోమవారం రోజు జిల్లా కోర్టు కు ఒక కోర్టు కేసు విషయంలో హాజరు అవ్వడం కోసం వచ్చిన బాధితులకు వింత సంఘటన ఎదురైంది. స్థానికుల కథనం మేరకు దుప్పటి గట్టు గ్రామానికి చెందిన గంధం అంజయ్య, శ్రీనివాసు కోర్టుకు హాజరు అయ్యి తిరుగు సమయంలో జిల్లా కోర్టులో ఉన్న లిఫ్ట్ లో ఎక్కడం జరిగింది సరిగ్గా అదే ఆకస్మిక సమయంలో కరెంట్ పోవడంతో లిఫ్ట్ మధ్యలో చిక్కుకొని పోయారు. ఏం చేయాలో తెలియక కంగారులో లిఫ్ట్ లో ఉన్న స్విచ్ లను నొక్కడం తో లిఫ్ట్ టెక్నికల్ సమస్యతో దాదాపు ఎటు కాకుండా ఇరుక్కుపోగా కొందరి సలహా మేరకు బాధితులు ఎమర్జెన్సీ కంట్రోల్ నంబర్ 101 కి కాల్ చేయగా రంగంలోకి ఫైర్ పోలీసు ఎస్ఐ ఎస్ సునీల్ తన బృందం తో దాదాపు 45 నిమిషాల పాటు రిస్క్ చేసి వారిని సురక్షితంగా రక్షించారు. అందుకు కోర్టు సిబ్బంది పలువురు న్యాయవాదులు ఫైర్ ఎస్ ఐ ఎస్ సునీల్, కంట్రోల్ రూం పోలీసు భరత్ కుమార్ నాగరాజ్ రామేశ్వర్ రెడ్డి రామేశ్వర్ రెడ్డి లను అభినందించి కృతజ్ఞతలు చెప్పారు.

## అంతటి మల్లేష్ పై దాడి హేయమైన చర్య

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మార్కెట్ యార్డ్ చైర్మెన్ అంతటి రజిత భర్త అంతటి మల్లేష్ పై మార్కెట్ యార్డ్ లో రైతుల ముసుగు లో కొంత మంది బి ఆర్ ఎస్ కార్య కర్తలు,దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ మల్లేష్ పై దాడిని తీవ్రంగా ఖండించారు. మార్కెట్ యార్డ్‌లో అంతటి మల్లేష్‌ను పరమార్శించరు. రైతులు సమస్య ఉంటె సామరస్యంగా పరిష్కరించుకోవాలి అని అన్నారు. మల్లేష్ ను ప్రారంభించిన వారిలో కాంగ్రెస్ సేవాదళ్ తాలుకా అధ్యక్షులుజగదీస్వర్, చింతల రాజ్ గోపాల్, యూత్ కాంగ్రెస్ నేత బిట్టు ,శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని పెద్ద తండా కు చెందిన శ్రీను నాయక్ (43) అనే రైతు సోమవారం ఉదయం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయ పొలంలో మోటార్ కాలిపోవడంతో వాటిని బయటికి తీసే క్రమంలో ట్రాన్స్ఫారం వద్దకు వెళ్లిన శ్రీను నాయక్ విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు అని శ్రీను నాయక్ కు భార్య, పిల్లలు, ఉన్నారని తెలిపారు. శ్రీను నాయక్ మృతితో పెద్ద తండాలో విషాదఛాయలు అలముకున్నాయి.

## విద్యార్థి మృతి పట్ల కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ని ఎస్సీ బాలుర హాస్టల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న భరత్ అకస్మాత్తుగా ఫిట్సా లేక హాట్ స్టాక్ తో కిందపడి మృతి చెందడంతో తల్లి ఉడుముల అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమారుతెలిపారు ఏదుట్ల గ్రామానికి చెందిన ఉడుముల అరుణ అరుణకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు భరత్ గోపాల్పేట ఎస్సీ హాస్టల్లో ఉంటూ చదువుకుంటు న్నారు సోమవారం ఉదయం ఏడు గంటల సమయంలో భరత్ స్టడీ అవర్లో అకస్మాత్తుగా కిందకు పడిపోగా పక్కనే ఉన్న విద్యార్థులు వాచ్మెన్లు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు డాక్టర్ పరీక్షించి మెరుగైన వైద్యం కోసం వనపర్తి ప్రభుత్వం తరలించామని ఆస్పత్రిలో మృతి చెందినట్లు నిర్ధారించాలని హార్డ్ స్టాక్ తో చనిపోయినట్లు డాక్టర్ తెలిపారని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు ఎస్సై తెలిపారు తెలిపారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.సోమవారం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీసీ మోహన్ రెడ్డి,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పిర్యాదులు స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరువుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ కెవిఎస్ రాజు, డీఈఈలు శ్రీ దేవి, దుర్గాప్రసాద్, ఏఈఈలు ప్రశాంత్, ప్రతాప్, ప్రశాంత్, ఏ ఏంఒ హెచ్ రవి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ,జనార్దన్ రెడ్డి,నాగరాజు, ఓ వెంకటేష్ అక్బర్ ఖాన్, పోషయ్య,భవాని, అనిల్, నరేందర్ బల్లా,యూసఫ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ కమిటీలు, నామినేటెడ్, పార్టీ పదవుల్లో హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలి : వులిపాటి రాజేశ్ కుమార్

చార్మినార్ మేజర్ న్యూస్: త్వరలో నియమించనున్న నామినేటెడ్, పార్టీ పదవులలో హైదరాబాద్ పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాల లోని కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బహదూర్పుర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. గాంధీ భవన్ లో మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి ఈ మేరకు ఆయన ఓ వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీలు నియమించడం జరిగినది అని కానీ హైదరాబాద్ లో ఇంకా ఈ ప్రక్రియ చేప్పట్టలేదు అని గుర్తుచేశారు, త్వరలో ఈ కమిటీ ఏర్పాటు అయితే అటు పార్టీ కి ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు, మిగితా పథకాలకు అర్హులు కు మేలు జరుగుతాయి అని అలాగే తొందర్లో నియమించబడుతున్న నామినేటెడ్ మరియు పార్టీ పదవుల్లో హైదరాబాద్ పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాలలో పార్టీ కోసం పని చేసిన నాయకులకు తగిన స్థానం కల్పించాలని వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. అయితే దీనిపై మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ తో చర్చించి త్వరలో పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తారు అని హామీ ఇచ్చారని వులిపాటి రాజేశ్ కుమార్ వెల్లడించారు.

### ఇందిరమ్మ కమిటీలు, నామినేటెడ్, పార్టీ పదవుల్లో హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలి : వులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్ మేజర్ న్యూస్: త్వరలో నియమించనున్న నామినేటెడ్, పార్టీ పదవులలో హైదరాబాద్ పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాల లోని కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బహదూర్పుర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. గాంధీ భవన్ లో మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి ఈ మేరకు ఆయన ఓ వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీలు నియమించడం జరిగినది అని కానీ హైదరాబాద్ లో ఇంకా ఈ ప్రక్రియ చేప్పట్టలేదు అని గుర్తుచేశారు, త్వరలో ఈ కమిటీ ఏర్పాటు అయితే అటు పార్టీ కి ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు, మిగితా పథకాలకు అర్హులు కు మేలు జరుగుతాయి అని అలాగే తొందర్లో నియమించబడుతున్న నామినేటెడ్ మరియు పార్టీ పదవుల్లో హైదరాబాద్ పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాలలో పార్టీ కోసం పని చేసిన నాయకులకు తగిన స్థానం కల్పించాలని వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. అయితే దీనిపై మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ తో చర్చించి త్వరలో పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తారు అని హామీ ఇచ్చారని వులిపాటి రాజేశ్ కుమార్ వెల్లడించారు.

# భక్తి గీతాల పోటీలు – విజేతలకు బహుమతుల పంపిణీ

## భావన శ్రీనివాస్ సేవలను కొనియాడిన అధ్యాపకులు

వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃజాగృతి అభ్యుదయ సంఘం ఆద్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని బిఎన్రెడ్డినగర్ డివిజన్ సాహెబ్నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విధ్యార్థులు దేశ భక్తి గీతాలాపన పోటీలు నిర్వహించి విజేతలు హారిక, శివాని, శృతి, మహాలక్ష్మి, సిద్ధిక్షలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్ మాట్లాడుతూ ఈ పోటీలతో బాల్య దశలోనే విధ్యార్థుల్లో దేశభక్తి భావన పెరుగుతుందని, బాధ్యతాయుతమైన భారతీయులుగా ఎదగడానికి ఈ పోటీలు దోహదపడతాయన్నారు. ఈ పోటీలను నిర్వహించడానికి తమ పాఠశాలను ఎంచుకోవడం సంతోషంగా ఉందంటూ జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్కు కృతజ్ఞతలు తెలిపారు. పోటీల విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి, ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు భావన శ్రీనివాస్ పర్యావరణ హిత బట్ట సంచులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యెండూరి సుదర్శన్, రెడ్డి వరప్రసాద్, ఓబులేష్ యాదవ్, కామేశ్వర్రావు, గోపాల్ దాస్ రాము, రెండు పాఠశాలల నుండి రాధాక్రిష్ణారెడ్డి, త్రిపుర సుందరి, చంద్రశేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం

## ఆరోగ్యాలను కాపాడుకుందాం

### శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు సేనావత్ సూర్య నాయక్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శ్రీ గాయత్రినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని కాలనీ వాసుల సౌకర్యార్ధం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ముందుగా కాలనీల వాసులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సూర్య నాయక్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని, కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శివారు ప్రాంతాల ప్రజల సౌకర్యార్ధం ఇలాంటి ఉచిత వైద్య విబిరాలు మరిన్ని నిర్వహించాలని సూర్య కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సురేష్కుమార్రెడ్డి, వంశీరెడ్డి, రామకోటి నాయక్, రాములునాయక్, కేతావత్ హన్మానాయక్, లక్ష్మణ్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భాష్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

## ఆకట్టుకున్న విధ్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురంలోని భాష్యం విద్యా సంస్థలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అనురాగ్ యూనివర్శిటీ ఇంగ్లీష్ మీడియం విభాగం హెచ్ఓడి డా. అనంత లక్ష్మి పాల్గని దేశ భవితను నిర్దేశించే విధ్యార్థులు ఆధ్యాపకులు చూపించిన మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఆటలు, పోటీ పరీక్షలతో పాటు విద్యా సంవత్సరంలో పరీక్షలలో ప్రతిభ కనబర్చిన విధ్యార్థులకు భాష్యం హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ మతి సుజాత, లిటిల్ ఛాంప్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీ మతి హేమంతలక్ష్మిలు ముఖ్య అతిధి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం విధ్యార్థుల ఉపన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.

## మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన గద్దె విజయ్నేత



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్కాలనీ కొటక్ మహేంద్ర బ్యాంక్ ఎదురుగా టీడిపి డివిజన్ అద్యక్షులు, మాల్కాజ్గిరి పార్లమెంట్ అడ్ హాక్ కమిటి సభ్యుడు గద్దె విజయ్నేత ఆధ్వర్యలలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశేషంగా హాజరైన కార్మికులు, కాలనీ వాసులు, టీడిపి కార్యకర్తల మధ్య జాతీయ జెండాను ఆవిష్కరిచిన అనంతరం గద్దె విజయ్నేత పారిశుద్య కార్మికులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షైన్ భై, సుల్తాన్, మహేష్, పవన్, శ్రీను, గణేష్, మల్లేష్, సాయి, మాధవరావు, ఆంజనేయులు, భాగ్యలక్ష్మి, మధుర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 55 ఫిర్యాదులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 55 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బకాయిలు ఉన్న ఆస్తి పన్నును పూర్తిగా వసూలు చేయాలని బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లకు సమావేశం ఏర్పాటు చేశారు, బకాయిలు ఉన్న ఆస్తి పన్ను తో పాటు కులాయి పన్ను కూడా ప్రజలు వెంటనే చెల్లించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులని అందజేసిన చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి శ్రీరంగాపూర్ మండల కేంద్రకు చెందిన డి.రాముడు కు14,000 మరియు నగరాల వేములబలరాజు కు 30,000 రూపాయల చెక్కును కుటుంబ సభ్యునికి సీఎంఆర్ఎఫ్ అందజేయడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రాములు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, నగరాల గ్రామ అధ్యక్షుడు వేముల శ్రీధర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు నారాయణపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ బెన్ షాలం సోమవారం బాధ్యతలు స్వీకరించారు . ఈనెల 26 తో మున్సిపల్ పాలకవర్గం గడువు ముగియడం వల్ల అదనపు కలెక్టర్ కు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించడం తో మున్సిపల్ కమిషనర్ సునీత పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ప్రత్యేక అధికారిగా పట్టణ అభివృద్ధికి , సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు

# అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో సెక్రెటరీ చైర్మన్ భర్తపై దాడి

**- కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేసిన రైతులు - మార్కెట్ దళారులపై ఆగ్రహం**
**- వేరుశనగ మతద్దర తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు**









**అచ్చంపేట మేజర్ న్యూస్.** అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ లో వేరుశనగ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో మార్కెట్ అధికారులు కమిషన్ దారులు కుమ్మక్కై మోసం చేస్తున్నారంటూ మార్కెట్ కమిటీ సెక్రటరీ నరసింహులు తో పాటు చైర్మన్ రజిత భర్త మల్లేష్ పై దాడి చేశారు ఈ క్రమంలో మార్కెట్ అధికారులు అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో చైర్మన్ భర్త మల్లేష్ పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో చొక్కా చినిగిపోగా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని మార్కెట్ కార్యాలయం లోకి పరుగు తీశారు. అక్కడితో ఆగని రైతులు కార్యాలయంలోకి వెళ్లి ఫర్నిచర్ సైతం ధ్వంసం చేశారు దీంతో ఒక్కసారిగా చాలామంది రైతులు వెళ్లడంతో మార్కెట్ యార్డ్ మొత్తం ఉద్రిగతగా నెలకొంది ఈ విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎస్సై రమేష్ మార్కెట్ వద్దకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు రైతులు ఆవేశాలకు పోయి నష్టపోవద్దని గొడవలు పెట్టుకోవద్దని అలా చేస్తే రైతులే నష్టపోతారని సర్ది చెప్పారు మూడు రోజుల క్రితం వేరుశనగ పంటకు మద్దతు ధర 7వేలకు పైగా పలికిందని ఒకేసారిగా ఇవాళ నాలుగు నుంచి 6 వేలకు తగ్గిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు అచ్చంపేటలో కొనుగోలు నిలిపివేయాలని ఇక్కడ దళారులు అధికారులు కుమ్మక్కయ్యారని ఇలా అయితే రైతులు చాలా నష్టపోతున్నారని పుల్జాలకు చెందిన రైతు కృష్ణయ్య ఆవేద వ్యక్తం చేశారు ఆరు నెలల పాటు కష్టపడి పండించిన పంటకు మద్దతు ఇవ్వకుండా మార్కెట్ అధికారులు దళారులు కలిసి రైతులను నిండా ముంచుతున్నారని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు వేరుశనగ విత్తనాలు మాత్రం కింటాలుకు 14000 అమ్ముతున్నారని పండించిన పంటకు నాలుగు నుంచి ఐదు వేలు ఇవ్వడం అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అడగడంతో మార్కెట్ అధికారులు వాగ్వాదం చేయడంతో రైతులు ఆగ్రహానికి లోనై మార్కెట్ చైర్మన్ రజిత భర్త పై దాడి చేశారని అంతలోనే పోలీసులు వచ్చి గొడవ అని సద్దుమర్చారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దించాలి



**మక్తల్ మేజర్ న్యూస్** కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంకు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ యు.పి.ఎస్ విడుదల చేసిన గెజిట్ ను వ్యతిరేకిస్తూ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం భోజన విరామ సమయంలో మండల తహసిల్దార్ సతీష్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యునైటెడ్ పెన్షన్ స్కీంలో చేరొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఇవ్వాలని వినతి పత్రం ను జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి జి. బాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జీ.రమేష్, విధుర్ కుమార్, లు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని నేషనల్ పెన్షన్ స్కీమ్ లో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్1 నుండి ప్రవేశ పెట్టడం జరిగింది, భద్రత లేని ఈ సి పి ఎస్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు, దీని దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఏదో కంటితుడుపు చర్యగా కొన్ని మెరుగులు అద్ది పాత పెన్షన్ పోలి ఉండేలా చూసి తమ ఉద్యోగులకు తేది 01.04.2025 నుండి యు పి ఎస్ ఏకీకృత పెన్షన్ స్కీమ్ ను అమలు చేయనున్నారు. అదే విధంగా రాష్ట్రాలను ఈస్కీమ్ ను అమలు చేయమని కోరే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన పి ఎఫ్ ఆర్ డి ఎ మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు ఏ విధమైన పెన్షన్ విధానాన్ని ఎంపిక చేసుకుంటారని ఆప్షన్ కోరగా సి పి ఎస్ విధానం నుండి వైదొలగటానికి అవకాశం వచ్చినప్పటికీ నాటి తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 23,2014 నా 28 జీవో ద్వారా విధానాన్ని కొనసాగించి సి పి ఎస్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసింది.సి పి ఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారు కావున తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించే విదంగా ప్రభుత్వానికి తెలియజేయాలని మీద్వార మనవి చేస్తున్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా కార్యవర్గ బాధ్యులు శ్వేత, రూప,నందిత గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారుతి, సంఘ సీనియర్ బాధ్యులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట రామ్ కిరణ్, మండల కార్యవర్గ సభ్యులు వివేకానంద గౌడ్, బాలరాజు ఆర్.కే. అశోక్, వరుణ్ కుమార్, కే. అశోక్ తదితరులు అందజేశారు.

## కర్ని గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కలెక్టర్‌కు వినతి



**మక్తల్ మేజర్న్యూస్:** మండలపరిధిలోని కర్ని గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని మండల సాధన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మక్తల్ మండలంలోని కర్ని గ్రామం అతిపెద్ద వైశాల్యం 5 వేల జనాభా గల గ్రామమని మక్తల్ మండలానికి 12 కిలోమీటర్ల దూరంలో కర్ని గ్రామం ఉందని కర్నిను మండలంగా ప్రకటించడానికి అన్ని అర్హతలు ఉన్నాయని కర్ని గ్రామంను 18 గ్రామాలతో కూడిన మండలంగా ప్రకటించాలని మండల సాధన కమిటీ సభ్యులు అన్నారు. మాజీ సర్పంచ్ రాఘవేంద్ర గౌడ్, ఉప సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, విజయ్ కుమార్, భీమేష్, సుదర్శన్, లింగం, నజీముద్దీన్ కొన్ని గ్రామ యువకులు పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్
**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్
**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
**8008622757**